ఆమె ప్రేమను దూరం చేసుకున్న అతడి అహంకారం అణిగిందా?

ఎ. శ్రీదేవి కథ

# షర్మిళ

"అమ్మా మనింటి పక్క పోర్షన్‌లో ఎవరైనా వచ్చారా?" అని అడిగాడు బ్రేక్‌ఫాస్ట్ చేస్తూ రవి.

"అవునురా. పేరు షర్మిళ అట, భర్త చనిపోయాడు, చిన్న పాపవుంది, బ్యాంక్‌లో ఉద్యోగం, ట్రాన్స్‌ఫర్ మీద ఈ వూరు వచ్చింది", అని చెప్పింది పద్మావతి.

ఆ వచ్చింది ఎవరో చూడాలని వున్నా ఆఫీస్ టైమ్ అయిపోవటంవల్ల వెంటనే హీరోహోండా ఎక్కి వెళ్ళిపోయాడు రవి.

షర్మిళ వచ్చి వారం రోజులైనా ఎక్కువగా పరిచయం అవ్వలేదు. పొద్దున్నే వంట చేసుకొని టిఫిన్ చేసుకొని, పాపని క్రషేలో డ్రాప్‌చేసి తను బ్యాంక్‌కి వెళ్ళిపోతుంది. మళ్ళీ వచ్చేప్పుడు తనతోపాటే తీసుకుని వస్తుంది. తరువాత తనకి పాపతోనే సరిపోతుంది. ఎక్కువగా బయటికి రాదు. ఎప్పుడైనా పాపతోపాటు వాకింగ్‌కు వెళుతూవుంటుంది.

ఆంటీ కొంచెం పాలు ఇస్తారా? పాలవాడు యింకా రాలేదు పాప ఆకలని ఏడుస్తుంది అంటూ వచ్చిన షర్మిళను చూసి స్టన్ అయిపోయాడు రవి. భర్త చనిపోయాడు అనగానే, యేదో డల్‌గా, డిప్రెస్డ్‌గా, వైట్ సారీలోనో లేదా అలాంటి డల్ ప్రింట్స్‌వున్న సారీనో కట్టుకొని కనీసం ఇరవయి ఎనిమిది ముప్పయి మధ్య వయసులో వుంటుందని అంచనా వేసాడు రవి. కాని ... షర్మిళ అసలు పెళ్ళయిన అమ్మాయిలానే లేదు. ఏ కాలేజీ స్టూడెంట్‌లానో వుంది. తనని చూడగానే రవి హార్ట్‌బీట్ పెరిగిపోయింది. తను షర్మిళ కాకుంటే బావుండునని



కూడా అనిపించి ఓ క్షణం..

''అమ్మ ఏదో మీటింగ్‌కి వెళ్ళిందండి సంఘసేవికురాలు కదా!'' అని జవాబు యిచ్చాడు రవి.

''అయ్యో యిప్పుడెలా? యీ కాలనీలో యింకెవరూ నాకు తెలీదు కదా, సర్లెండి ఏం జేస్తాం'' అంటూ వెళ్ళిపోబోయింది షర్మిళ.

ఆమె అలా దిగులుగా వెళ్ళటం చూడలేకపోయాడు రవి, వుండండి నేను తీసుకొచ్చి యిస్తాను అంటూ వెళ్ళి తెచ్చిచ్చాడు.

అప్పటినుంచి ఎప్పుడు రోడ్‌మీద కనిపించినా హలో! అంటూ పలకరించుకునేవారు. రవి స్వతంత్రించి వాళ్ళింటికి వెళ్ళి పాపతో కాసేపు ఆడుకొని షర్మిళతో కాసేపు మాట్లాడేవాడు. తరువాత తరువాత షర్మిళ కూడా కాస్త మనసు విప్పి మాట్లాడుతుండేది. పద్మావతి కూడా షర్మిళతో సానుభూతితో మాట్లాడుతుండేది. పద్మావతికి తీరికున్నప్పుడంతా పాపని తన దగ్గర పెట్టుకొని షర్మిళని కాస్త రిలాక్స్ అవ్వమంటుంది.

షర్మిళ ఆరోజు ఎందుకో మూడీగా వుంది. ఆ రోజంతా రవి వాళ్ళింటికి వెళ్ళలేదు. రవి వస్తే కూడా ఎందుకో సరిగ్గా మాట్లాడలేకపోయింది. మరునాడు పొద్దున్నే వెళ్ళి రవి కారణం అడిగాడు. క్రిందటిరోజు తన మారేజ్ డే అని, అన్ని రోజులు తప్పించుకున్నా ఆరోజు మటుకు తనకి వరుణ్ ఆలోచనలు వదిలిపెట్టవని చెప్పింది.

నిన్ను చాలా రోజులనుంచి అడుగుదామనుకుంటున్నా షర్మిళా అసలిదంతా ఎలా అయిందో చెబుతావా? నువ్వేమనుకోనంటేనే, నీ స్నేహితుడు నీ బాధలోనూ పాల్పంచుకోవాలని. నిన్ను ఎప్పటికప్పుడు అడుగుదామనే అనుకుంటున్నాను. కాని అనవసరంగా నీకన్నీ మళ్ళీ గుర్తుచేసి బాధ పెట్టిన వాడినవుతానేమోనని భయం వేసింది.

షర్మిళ చెప్పడం మొదలెట్టింది.

నేను డిగ్రీ సెకండ్ ఇయర్‌లో వుండగా నాకు వరుణ్ తో పరిచయమేర్పడింది. నేను డిగ్రీలో జాయిన్ అయినప్పటినుంచి నన్ను వరుణ్ టీస్ చేస్తూనే వుండేవాడు. నేనేది చేస్తే తనూ నన్ను యిమిటేట్ చేసేవాడు. మొదట్లో నేను గుర్తుపట్టలేదు. పట్టినా ఎంబరాసింగ్‌గా ఫీలయ్యేదాన్ని. నేను సెకండ్ ఇయర్‌కి వచ్చేసరికి అతను ఫైనల్ ఇయర్. మా కాలేజీ తరపునుంచి మేము కొంతమందిమి ఇంటర్ కాలేజీ కాంపిటీషన్స్‌లో పార్టిసిపేట్ చేసాము. క్యారమ్స్ సింగిల్స్‌లో మా యిద్దరికీ ఫస్ట్ ప్రయిజ్ వచ్చింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో తన పార్టనర్‌గా వుండమని వరుణ్ వచ్చి నన్నడిగాడు. నేనొప్పుకోలేదు. కాని స్టూడెంట్స్? ప్రెసిడెంట్ వచ్చి నన్ను ఫోర్స్ చేశారు. కాలేజ్ ప్రిస్టేజ్ యిష్యూ కాబట్టి పర్సనల్ ఫీలింగ్స్‌కి తావివ్వకూడదని నచ్చచెప్పారు. నాకు అదే నిజమనిపించింది. ఆరోజునుంచి మేమంత తొందరగా క్లోస్ అయ్యామో అని ఆలోచిస్తే నాకిప్పటికి ఆశ్చర్యమనిపిస్తుంది. తరువాత కథ మామూలే. మేము ప్రేమలో పడ్డామని తెలుసుకున్నాము, పెద్దల్ని సంప్రదించాము. యిద్దరివైపు వొప్పుకోలేదు. [illegible] గురించి యింట్లో తెలిసినప్పటినుంచి నాకు యింట్లో ట్రీట్‌మెంట్ ఛేంజ్ అయింది. ఎక్కువగా బయటికి వెళ్ళనిచ్చేవారుకాదు. వరుణ్‌ని కలుసుకోవడం కష్టమయ్యేది. నేను, వరుణ్ డిసైడ్ చేసుకున్నాం యింట్లోంచి వెళ్ళిపోయి పెళ్ళి చేసుకోవాలని, అలానే వెళ్ళిపోయాము. మొదట్లో కొంచెం కష్టప

ద్దాము. నా కాలేజ్ చదువు యింకా పూర్తవలేదు. వరుణ్ కూడా సెటిలవలేదు. నేను కాలేజ్ వెళ్ళివచ్చేంతవరకు తను ట్యూషన్స్‌కి తీసుకొనేవాడు, ఏవేవో పరీక్షలు రాసాడు. బ్యాంక్ పరీక్షలో పాస్ అయ్యాడు. తరువాతంతా మాకు పండగే. మా ఇద్దరిమధ్య చక్కటి అవగాహన వుంది, రోజులు చక్కగా గడిచిపోయాయి, పాప పుట్టింది. మా యిద్దరి ఆశలు, ఆశయాలు కలిపి పాపని ఎలా తీర్చిదిద్దాలా? అని ప్లాన్స్ వేసుకొనేవాళ్ళం. కాని ఓ రోజు వరుణ్ ఆక్సిడెంట్‌లో చనిపోయాడు. వరుణ్ యిక లేడనుకొంటే బాధవేసింది. నాతోపాటు యిన్నిరోజులు ఆడుతూ...పాడుతూ... తిరిగిన వరుణ్ యిక లేడనుకొంటే... అప్పటి నా ఫీలింగ్స్‌ని తెలియచేయలేను. నేను మూడీగా ఓ మూల ఆలోచిస్తూ కూర్చుని వుంటే నా చిన్నారి చిట్టితల్లి తన చిన్నారి చేతులతో ఫన్నూరడించేది. నాకు తోడు తానున్నాని తనని నిర్లక్ష్యం చేయరాదని నాకు గుర్తు చేసేది. అప్పటినుంచి పాపతోనే నా జీవితం ముడిపెట్టుకున్నాను. మా యిద్దరి ఆశయాలతో పాపని పెంచుతాను. ప్రస్తుతం యిదీ నా జీవితాశయం, యిదీ రవి నా కథ. వరుణ్ చనిపోయాక మా అమ్మవాళ్ళు నన్ను వాళ్ళతో తీస్కెళ్ళడానికి వచ్చారు. కాని వరుణ్‌ని స్వీకరించని వారితో నాకు పనిలేదు. అందుకే నేను వాళ్ళతో వెళ్ళలేదు. వరుణ్ ఉద్యోగం నాకొచ్చింది. దీంతోనే కాలం గడుపుతాను.

రవి, షర్మిళనే దీక్షగా చూస్తున్నాడు తనింకా చెబుతున్నప్పుడు తనలో ఫీలింగ్స్ ఎలా వుంటాయి అని, కాని షర్మిళ బయట పడలేదు. ఎప్పుడు ఇలా నిండు కుండలాగా ఎలా వుండగలుగుతుంది అని ఎప్పుడూ ఆశ్చర్యమే రవికి.

తనకి ఆమెపైవున్న ఇష్టాన్ని పైకి చెప్పేసాడు. షర్మిళ నీకు ఇష్టమైతే నేను నిన్ను పెళ్ళి చేసుకుంటాను. రవి, దేన్నైనా భరించొచ్చు కాని సింపతి భరించటం కష్టం, నాకేదో తక్కువైందని నన్నేదో ఉద్ధరిస్తానని నువ్వను

## జడుపు



చాలా ధైర్యంగా కమలతో చెప్పింది మీనాక్షి "నేను మా ఆయనకి అప్పలు జడవను — ఒక్కరోజు తప్ప."

"ఏ రోజు?"

"జీతాలిచ్చే రోజు!"

"...!?!"

—జె.రవికుమార్ (ఒంగోలు)

కోవద్దు వరుణ్. స్మృతులు పాప తోడులో నేను జీవితాన్ని గడిపేస్తాను.

లేదు, షర్మిళ... నువ్వు నన్ను అపార్థం చేసుకోవద్దు. నేను నిన్ను నిజంగానే ప్రేమిస్తున్నాను. కాని రవి, నేను నిన్ను ప్రేమించడంలేదు. నేను వరుణ్ ని తప్ప యింకెవరినీ ప్రేమించలేను. ఈ మాటతో రవి కాస్త చిన్నబుచ్చుకున్నాడు. కాని తమాయించుకొని పోని పాపకోసమైనా చేసుకో షర్మిళ.

రవి, షర్మిళని ఒప్పించగలిగాడు, తల్లితో చెప్పాడు. ఆమె ఒకే మాట చెప్పింది. రవి నీ మనసులో షర్మిళ ఇంకొకరి భార్యగా వుండేదని పాప ఇంకెవరికో కూతురని నువ్వు మరువగలవా? అలా కానినాడు నువ్వు షర్మిళ బ్రతుకుతో ఆటలాడుకున్నవాడివవుతావు. లేదమ్మా నీ కొడుకుమీద నీకా మాత్రం నమ్మకం లేదా? అని అడిగాడు. పద్మావతి మౌనంగా వూరుకుంది.

రవి, షర్మిళ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో పెళ్ళి చేసుకున్నారు. కొత్తలో రవి షర్మిళని, పాపని చక్కగా చూసుకునేవాడు. కాని తరువాత, తరువాత వరుణ్ అంటే షర్మిళ కనపరిచే ఆరాధనని తట్టుకోలేకపోయాడు. అతనికి సంబంధించిన గుర్తులన్నీ యింట్లోంచి చెరిపేశాడు. కాని షర్మిళ మనస్సునుంచి మాత్రం చెరిపివేయలేకపోయాడు. ఎప్పుడో చనిపోయిన వరుణ్‌ని ప్రేమించినంతగా తనని ప్రేమించడంలేదని జెలసీగా ఫీలయ్యి తగువుకే దిగేవాడు. షర్మిళ ఎప్పుడూ ఎదురు చెప్పలేదు. కాని ఈ సంబంధం ఎక్కువ రోజులు నిలవదని తెలిసిపోయింది. అన్నీ మౌనంగా భరించేది, పెళ్ళికి ముందు ఎంతో ముచ్చటవేసే, ఆమె సహనం, నిగ్రహం, విల్ పవర్ యిప్పుడతనికి కంటగింపు అయ్యింది.

ఆరోజు బ్యాంక్‌లో వర్క్‌లోడ్ ఎక్కువయ్యి కొంచెం ఆలస్యంగా వచ్చింది షర్మిళ. పాపకి వొంట్లో బాగోలేదు. రవి లోపల బెడ్రూములో పడుకొనివున్నాడు. షర్మిళకి కొంచెం బాధ వేసింది. పెళ్ళికి ముందు రోజూవచ్చి పాపతో ఆడుకునే రవి ఈరోజు పాపకి ఒంట్లో బాలేకుంటే కూడా లోపల హాయిగా పడుకున్నాడు. అదే అడిగింది అతడిని; ఎవరు కన్నారో వాళ్ళకి పట్టివుండాలి కాని నాకేందుకుంటుంది అని విసురుగా జవాబు యిచ్చాడు. షర్మిళ యింక ఏమి మాట్లాడలేదు, మరురోజు ప్రొద్దున తన సామాన్లని సర్దుకొని వేరే గది చూసి అక్కడికి మారిపోయింది.

ఇదంతా తెలుసుకున్న పద్మావతి కొడుకుని మందలించడానికి వెళ్ళింది. కొడుకు మాట్లాడే మాటలు చూసి, కొడుకుని యిన్నిరోజులు సరిగ్గా అర్థం చేసుకోలేకపోయాననుకుంది.

"నేను నీకు మొదట చెప్పాను రవి, నీవు తనకి సంతోషాన్ని యివ్వలేనప్పుడు కనీసం తన మనశ్శాంతి దూరం చెయ్యొద్దని.

నేను బాగానే చూసుకున్నానమ్మా కాని తనే వరుణ్‌ని మరిచి పోలేకపోయింది. అందుకే యీ గొడవలన్నీ, రవి, షర్మిళ, వరుణ్ నిండార మనసులో ప్రేమించింది. అందుకే అంత మనో నిబ్బరంతో వుండగలిగింది. నువ్వేమో తన జీవితం పాడైపోయిందని, దీన్ని సరిదిద్దుదామని, నీకు నువ్వే

అనుకున్నావు. నీవు నిజంగా తనని ప్రేమించివుంటే మీ జీవితం యిలా ముగిసేది కాదు. నీవు ఆకర్షింపబడ్డావు, దానికి తోడు, నువ్వో సంఘసంస్కర్త అనుకొని లోకంకోసం, అందరి దృష్టిలో నువ్వో మంచివాడినవ్వాలనే హిపోక్రసితో నువ్వు తనని పెళ్ళి చేసుకున్నావు. కాని నీకు తెలుసు నువ్వు పరిచయం కాక మునుపు కూడా షర్మిళ బాగానేవుంది. తనదైన చిన్ని లోకాన్ని సృష్టించుకొని అందులోనే జీవిస్తుండేది. కాని నువ్వది అర్ధం చేసుకోలేకపోయావు. తొందరపాటు తనంతో ముందడుగు వేసావు

కాని నువ్వొకటి గుర్తుంచుకో చిన్న వయసులోనే షర్మిళ యెంతో లోకాన్ని చూసింది, తన తెలివి తేటలతో అర్ధం చేసుకుంది. యిప్పుడు తన నెవరూ కదిలించలేరు. ఆమె ఇప్పుడు ఎమోషనల్‌గా చాలా గట్టిది. అన్ని భవబంధాలకి అతీతం. తనంత ఎత్తు నువ్వెదగాలంటే నీకెంత సమయం కావాలో నీకు తెలీదు. అసలది నీకు సాధ్యమో కాదో కూడా నేను చెప్పలేను. కాబట్టి ఇప్పుడైనా ఆమె జోలికి వెళ్ళకు. అదొక్కటే యిప్పుడు నువ్వు తనకు చేయగలిగిన సాయం.

రవికి, తల్లి చెప్పిందంతా, అర్ధమైందో లేదో కాని చీకట్లోకి చూస్తూ వుండిపోయాడు.

*

## 'ప్రోటీన్ సి'



'కిడ్నీ' వంటి శరీర భాగాలను శస్త్ర చికిత్స ద్వారా మార్పిడి చేసిన తర్వాత, మానవ దేహంలో సంజనితమైన కొన్ని రసాయనిక ఉత్ప్రేరకాల వలన, మార్పిడి చేసిన అవయవాల నిరాకరణ తటస్థ పడుతుంటుంది. ఇటీవలి కాలంలో ఆస్ట్రేలియాలో జరిపిన పరిశోధనల వలన, ఇటువంటి క్లిష్ట పరిస్థితిని సృష్టించేది 'ప్రోటీన్ సి' అని తేలింది. ఇది మానవ రక్తంలో 1/2000వ వంతు ఉంటుంది. దీన్నే కనుక అదనంగా ఔషధంగా 'ప్రోటీన్ మిన్'తో కలిపి యిచ్చినట్లయితే, అవయవ మార్పిడి నిరాకరణ పర్యవసానం ఉండదని తేలింది.

—ప్రాతూరి.